

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు
తిరుపతి

శుక్రవారం | 25 ఏప్రిల్ 2025 | పేజీలు 8


## వసతి గృహంలోని మరమ్మతులను నాణ్యతతో చేపట్టాలి

**కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**

**తడ, దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** దొరవారిసత్రం విద్యార్థులకు చదువుతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కూడా చాలా అవసరము అని అందుకు తగ్గట్టుగా ఎస్సీ, బీసీ వసతి గృహంలోని అవసరమైన మరమ్మత్తులకు సంబంధించిన పనులను నాణ్యతతో చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం దొర టవారి సత్రం మండలం, ఏకొల్లు గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంఘిక సంక్షేమం ఎస్సీ బాలికలు, తడ బీసీసంక్షేమ బాలుర వసతి గృహాలను సూళ్లూరుపేట ఆర్‌డిఓ కిరణ్మయితో కలిసి కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కూడా చాలా అవసరమని అందుకు తగ్గట్టుగా వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తుల సంబంధించిన పనులను తనిఖీ చేసి పనులను నాణ్యతతో చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని వసతి రూంలో ఫ్యాన్లు, లైట్లు, కిటికీలకు దోమల మెష్ ఏర్పాట్లు ఉండాలన్నారు. మరుగుదొడ్ల మరమ్మతులు పనుల్లో భాగంగా, కులాయి, టాప్ కనెక్షన్ , టైల్స్ , లైట్లు రిపేరు పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని తెలిపారు. వంటగది, వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉండాలన్నారు. బిసి సంక్షేమ వసతి గృహంలోని నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల

మిగతా 2లో



## అటవీ శాఖలో...

### కనుమరుగౌతున్న నల్లతుమ్మ..!




**యధేచ్ఛగా రవాణ... లక్షలాది రూపాయలు నష్టం!**

**చోద్యం చూస్తున్న అటవీశాఖ**

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం పర్యావరణ పరి రక్షణతోపాటు పంచాయతీలకు ఆదాయ సముపార్జన లక్ష్యంగా సామాజిక అటవీ శాఖ (అటవీశాఖ)పరిధిలో నల్లతుమ్మ, యూకలిప్టస్ మొక్కలు నాటించింది. "కంచే చేను మేస్తే" కనుమరుగు అవుతున్న సామాజిక వనాలు.. డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో అటవీ శాఖ యూకలిప్టస్ మొక్కలు నాటగా పెంటపాడు రెవెన్యూ పరిధిలోని ముత్యాపాడు చెరువు క్యాచ్‌మెంట్ ప్రాంతం, విందూరు, ఓజిలి మండలంలోని పలు చెరువుల్లో నల్లతుమ్మ మొక్కలు నాటించారు. వీటి సంరక్షణ మొత్తం సామాజిక అటవీ శాఖతో పాటు పంచాయతీలకు బాధ్యత ఉంచారు. ఈ మొక్కలు పెరిగి పెద్దవి అయ్యాక పంచాయతీ పరిధిలో అటవీశాఖ అనుమతితో వేలం పాటలు నిర్వహించాల్సి ఉంది. వేలం నిర్వహించడం ద్వార వచ్చిన ఆదాయంలో పంచాయతీకి సింహ భాగం కేటాయించి మిగిలిన మొత్తం అటవీశాఖ ద్వార సామాజిక వనాల సంరక్షణ, తిరిగిఅవి పెరిగేందుకు తగు చర్యలు తీసుకునేందుకు ఉపయోగించాల్సి ఉందని తెల్సింది. అటవీశాఖ పరిధిలో ఉన్న ఈ సామాజిక అడవుల్లోని చెట్లను పంచాయతీల ద్వార ఇప్పటికే పలు దఫాలు వేలం పాటలు నిర్వహించి పంచాయతీల అభివృద్ధినికి ఆ నిధులు వినియోగించుకుని ఉన్నారు. అయితే చెరువుల్లోని ఈ నల్లతుమ్మ వనాలపై కన్ను పడిన పుష్పలు అటవీశాఖ అధికారులను లోబరుచుకుని ధ్వంస రచనకు పూనుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత కొన్ని రోజులు సామాజిక అటవీశాఖలో "పుష్ప"లు ప్రవేశించి పెద్దఎత్తున దోచుకునేందుకు పక్కా ప్రణాళికతో నల్లతుమ్మ మొక్కలు నరికుతున్నట్లు తెల్సింది. ముత్యాలపాడు చెరువులోని నల్లతుమ్మ చెట్లను అక్రమంగా నరుకుతున్నా పట్టించుకోకపోవడంతో గూడూరు మండలం విందూరు చెరువులోని నల్లతుమ్మ చెట్లకు పాకింది. ఈ రెండు చెరువుల్లోనే దాదాపు 300 ఎకరాల్లో నల్లతుమ్మ చెట్లునాటి సరంక్షించారు. ఈ మొక్కలు కారణంగా

మిగతా 5లో

## మూతపడ్డ పరిశ్రమలు...

# ఉపాధి కోల్పోయిన నిరుద్యోగులు

- ఉమ్మడి తిరుపతి జిల్లాలో ఉపాధి సమస్య
- వలసబాట పడుతున్న నిరుద్యోగులు
- ఎక్కువ సంఖ్యలో మూత పడుతున్న పాత పరిశ్రమలు
- కానరాని కొత్త పరిశ్రమలు
- నేడు ఔత్సాహికులకు ప్రోత్సాహం కరువు
- పెట్టు బడులు పెట్టే పారిశ్రామిక వేత్తల వెనకడుగు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ఉమ్మడి తిరుపతి జిల్లాలో పదుల సంఖ్యలో భారీ పరిశ్రమలు, వేల సంఖ్యలో సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమలు పారిశ్రామిక రంగంపై దృష్టి సారించని గత వైయస్ఆర్‌సిపి సర్కార్. ఇప్పుడు కూటమి సర్కార్‌పై ఉమ్మడి జిల్లా ప్రజల గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి తిరుపతి జిల్లాలో పారిశ్రామిక రంగం పూర్తిగా పడకేసింది. వాణిజ్య కేంద్రంగా పేరుగాంచిన చిత్తూరు, తిరుపతి జిల్లాలో పలు ప్రాంతాల్లో మూతపడుతున్న వాణిజ్య వ్యాపార, పారిశ్రామిక సంస్థల కారణంగా వేలాది మంది యువతీ

మిగతా 2లో

## శ్రీదుర్గ మృతికి ముమ్మాటికి అపోలో డాక్టర్లే కారణం

**దుర్గ మృతిపై న్యాయవిచారణ చేపట్టాలి...**

**ప్రభుత్వం అపోలోకు ఇచ్చిన లీజును రద్దు చేయాలి**

**నా బిడ్డ లాగా మరో బిడ్డ అపోలో మృత్యువులోకి వెళ్ళకూడదు**

**అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేపడుతాను.. ప్రభుత్వం తక్షణం స్పందించాలి**

**బీసీ నేత, తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు షణ్ముగం**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** తన కుమార్తె, తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ మహిళా విభాగ కార్యదర్శి శ్రీదుర్గా మృతికి ముమ్మాటికి కార్పొరేట్ వైద్యశాల అయిన అపోలో వైద్యుల నిర్లక్ష్యమే కారణమని శ్రీ దుర్గ తండ్రి జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు పి షణ్ముగం పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక ఏఎస్ఎం మున్సిపల్ కాంప్లెక్స్ నందుగల బిసి సంక్షేమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా కుమార్తె, తెలుగుదేశం పార్టీ చిత్తూర్ పార్లమెంట్ మహిళ కార్యదర్శి అయినా శ్రీదుర్గా మృతికి అపోలో వైద్యుల నిర్లక్ష్యమే కారణమని, అపోలో వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని తక్షణం ప్రభుత్వం వారికి ఇచ్చిన లీజును రద్దు పరచాలన్నారు. తన కుమార్తె గత సోమవారం చిత్తూరు నగరంలోని ఫారెస్ట్ సమీప రహదారిలో ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను కుటుంబ సభ్యులు ఆమెను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. ఆసుపత్రిలో అపోలో వైద్యులు తన కుమార్తెను పరీక్షించడం జరిగిందని పరీక్షించిన అనంతరం ఎలాంటి పెను ప్రమాదం లేదని కేవలం భుజానికి మాత్రమే స్వల్ప గాయమైందని తెలియజేసి ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్‌ను చేసి పంపడం జరిగిందన్నారు. దీనిపై తాను అపోలో ఆసుపత్రి ఇంచార్జ్ నరేష్ రెడ్డికి కూడా ముందస్తు సమాచారం ఇవ్వడం జరిగిందని ఆయన మా అపోలో వైద్యురాలు సౌమ్యతో పాటు మా వైద్య బృందం చూసుకుంటారని నాతో ఫోన్లో చెప్పడంతో పాటు మీ కుమార్తెకు ఎలాంటి

మిగతా 5లో

## తిరుమలలో భద్రతా దళాల మాక్ డ్రిల్

**తిరుమల, మేజర్‌న్యూస్:** కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా తిరుమలలో ఉగ్రవాదులు చొరబడినప్పుడు ఎలా ఎదుర్కోవాలి, భక్తులను ఎలా రక్షించాలి అనే విషయాలను లేపాక్షి సర్కిల్ వద్ద ఉన్న సుదర్శన్ సత్రంలో గురువారం సాయంత్రం భద్రతా దళాల మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపారు. అదనపు ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఉగ్రదాడి జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలనే అంశంపై టీటీడీ నిఘా, భద్రతా, సివిల్ పోలీసులకు, రిజర్వు పోలీసులకు, ఆలయ సిబ్బందికి, వైద్య సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు. అసాల్ట్ డాగ్ ఎనిమీ ఎటాక్, రూమ్ ఇన్టర్వెన్షన్ కార్యకలాపాలు చేసి చూపారు. దాదాపు ఒకటిన్నర గంటపాటు ఈ మాక్ డ్రిల్ కొనసాగింది. ఈ మాక్ డ్రిల్ 28 మంది ఆక్టోపస్ కమాండోలు, 25 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, 15 మంది పోలీసులు, 10 ఏపీఎస్పీ సిబ్బంది ఈ మాక్ డ్రిల్‌లో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, డీఎస్పీ విజయ శేఖర్, ఏవిఎస్ఓలు, పోలీసు, ఆక్టోపస్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## పచ్చాలమ్మ కాలనీలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:** బుచ్చినాయుడు కండ్రిగ మండలం పచ్చాలమ్మ కాలనీలో గురువారం ఇండస్ కాఫీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను కంపెనీ డైరెక్టర్ హరేంద్రనాథ్ తర్పదార్, ఏజీఎం రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. పచ్చలమ్మ కాలనీకి చెందిన గాలి చెన్నకేశవ నాయుడు ఇండస్ కాఫీ కంపెనీ మేనకూరు నందు పనిచేస్తున్నాడు, చెన్నకేశవ తన ఊరికి ఆర్వో వాటర్ ప్లాంట్ అవసరం ఉందని కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, వారు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన కంపెనీ యాజమాన్యానికి చెన్నకేశవ, గ్రామస్తులు ధన్యవాదాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుధాకర్ నాయుడు, కన్నయ్య నాయుడు, ముని చంద్ర నాయుడు, మధు నాయుడు, కార్తీక్ నాయుడు, వీర రాఘవులు, పల్లమాల సర్పంచ్ రవణమ్మ, పచ్చాలమ్మ గుడి చైర్మన్ సురేష్ యాదవ్, గ్రామస్తులు మొదలగు వారు పాల్గొన్నారు.



## మిస్టర్ ఇండియా ఫ్రాన్స్‌ను అభినందించిన ఎమ్మెల్యే అమర్

**పలమనేరు మేజర్ న్యూస్:** మిస్టర్ ఇండియా ఫ్రాన్స్ -2025 విజేతను పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి అభినందించారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను పారిస్ కు చెందిన మిస్టర్ ఇండియా ఫ్రాన్స్ -2025 విజేత ఎం. జ్ఞాకరణ్ శ్రీకరణ్ గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 5వ తేదీన పారిస్‌లో ఈ పోటీలల్లో మిస్టర్ ఇండియా ఫ్రాన్స్‌గా బరిలో నిలిచి వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరచి విజేతగా రాణించారు. తమిళనాడులోని క్రిష్ణగిరికి చెందిన ప్రముఖ వ్యాపారి రాజన్ ప్రభాకర్ తో కలసి తమిళనాడు, ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది సీనియర్ రాజకీయ అనుభవం ఉన్న నేతలను ఆయన కలిశారు. అందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యేను వారు కలిశారు. ఎమ్మెల్యే అతన్ని స్థానిక కార్యాలయంలో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.




## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా విజేత స్కూల్ ప్రభంజనం

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** బంగారుపాలెం మండలంలోని విజేత స్కూల్ విద్యార్థిని జాహ్నవి పదవ తరగతి రిజల్ట్స్‌లో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి బంగారుపాలెం మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన జాహ్నవిని అభినం దించిన విజేత స్కూల్ చైర్మన్ జయచంద్ర, స్టాఫ్ గజేంద్ర, హెడ్మాస్టర్ గంగరాజు, చైర్మన్ జయచంద్ర మీడియాతో మాట్లాడు తూ జాహ్నవి 587 మార్కులు సాధించడం గర్వంగా ఉందని ఇది నా ఒక్కడి వల్ల అయ్యే పని కాదని క్లాస్ టీచర్స్, విద్యార్థి యొక్క శ్రద్ధ ఈ విజయానికి కారణమని తెలియజేశారు విజేత స్కూల్ నందు 28 విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగ అందులో 26మంది 98శాతం ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. విద్యార్థిని జాహ్నవి మాట్లాడుతూ నేను 587 మార్కులు సాధించ డానికి ఉపాధ్యాయులు విజేత స్కూల్ యాజమాన్యం యొక్క కృషి, ఎంతో ఉందని ప్రతి ఒక్కరికి జాహ్నవి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



## వసతి గృహంలోని మరమ్మతుల పనులను నాణ్యతతో చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

మరమ్మతులు పనులు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. వసతి గృహాల అభివృద్ధికి మంజూరు చేసిన నిధులను వినియోగించి ఇంకా అవసరమైన నిధులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. పిల్లలకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వసతి గృహాల మరమ్మతుల కొరకు ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులను నాణ్యతగా, ఎలాంటి లోపాలు లేకుండా చేపట్టాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నాసిరకం తో పనులను చేపట్టరాదని హెచ్చరించారు. సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా మరమ్మతులకు సంబంధించిన పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దొరవారిసత్రం, తడ తాసిల్దార్‌లు శైలాకుమారి, శరత్ బాబు, దొరవారి సత్రం ఏ ఎస్ డబ్ల్యూ సుధారాణి, ఎపి ఈడబ్ల్యూఐడిసి బాలసుబ్రహ్మణ్యం రెడ్డి ఉన్నారు.



## మూతబడ్డ పరిశ్రమలు... ఉపాధి కోల్పోయిన నిరుద్యోగులు

(మొదటిపేజీ తరువాయి)



యువకులు వారి కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడుతున్నారు. గతంలో మామిడి, టెక్స్ టైల్స్, చేనేత, సుగర్ ఫ్యాక్టరీలు, కెమికల్ ఫ్యాక్టరీలు ,మ్యాంగో ఫ్యాక్టరీలు ,గ్రానైట్ ఫ్యాక్టరీలు వాటికి అనుబంధ పరిశ్రమలు, ద్వారా వేలాది మంది ఉపాధి ద్వారా లబ్ధి పొందేవారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఉమ్మడి తిరుపతి జిల్లాలో పారిశ్రామికంగా ముందుకు దూసుకు పోతుందని ప్రజలు ఆకాంక్షించారు. పలువురు ఔత్సాహికులు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తారని ఆశించారు. పారిశ్రామికంగా ఎంతో పురోగతి సాధిస్తుందని అన్నీ వర్గాల వారి ఆశలు నిరాశతో దుఃఖాన్ని దరిచేర్చింది. మద్య తరగతి పరిశ్రమలన్నీ మూతపడుతున్నాయి ఇక కొన్ని ప్రాంతాల్లో కొత్త పరిశ్రమలు వస్తాయని ఆ ప్రాంత ప్రజలు ఎంతో ఆశపడ్డారు. అయితే ఉన్న పరిశ్రమలు మూతపడి ఉపాధికోల్పోతున్న ప్రజలు ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు. ఆంధ్రప్రదేశకు ఉమ్మడి తిరుపతి జిల్లా పారిశ్రామిక రంగంకు వచ్చిన ఒక అవకాశం పారిశ్రామిక రంగం భారీస్థాయిలో పరిశ్రమలు ఉండడమే కాకుండా వాటిని విస్తరించేందుకు అన్ని విధాలా అవకాశం ఉండడంతో జిల్లాలో పారిశ్రామికరంగం పరుగులు పెడుతుందని అంతా భావించాడు. కానీ గడిచిన ఐదేళ్ళలో పరిస్థితి పూర్తిగా ఒక్కటంటే ఒక్క పరిశ్రమ కూడా కన్నెత్తి రూపం దాల్చడం లేదంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవాలి.

**ఉనికి కోల్పోతున్న చిన్న తరహా పరిశ్రమలు...** జిల్లాల్లో ఉన్న చిన్న తరహా పరిశ్రమలపై దృష్టి సారించని ప్రభుత్వాలు ఉన్న పరిశ్రమలను విస్తరించడంతోపాటు కొత్త పరిశ్రమలను ప్రోత్సహించడంలేదు. దీంతో ఉమ్మడి తిరుపతి జిల్లాలో ఉన్న భారీ , సూక్ష్మ, చిన్న, మద్య తరగతి పరిశ్రమలు ఎలా అభివృద్ధి చేసుకోవాలో పారిశ్రామికవేత్తలకు అర్థం కావడం లేదు, ఆర్థికంగా నిలబెట్టుకోవడానికి ప్రత్యామ్నాయగా ప్రభుత్వ సహాయ సహకారాలు ఏ మాత్రం లేవు దిక్కుతోచని స్థితిలో పరిశ్రమల్ని అభివృద్ధి చేయాలా లేక పూర్తిగా మూసివేయాలా అని ఆలోచనలో యాజమాన్యాలు తటస్థములో పడుతున్నారు దీనికంతా కారణం ప్రభుత్వ సహకారం లేకపోవడమేని తెలుస్తుంది.

**ఉన్న పరిశ్రమల మనుగడ కష్టతరమే...** భారీ పరిశ్రమల మాట అటుంచినా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు కూడా ఉనికిలోకి వచ్చినవి లేవు ఉన్న పరిశ్రమలు కూడా నదవడమే కష్టంగా పారిశ్రామిక వేత్తలు వాపోతున్నారు గడిచిన ఐదేళ్ళలో పరిశ్రమలు మారిపోయతన్నాయి. ప్రభుత్వం నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. ప్రభుత్వ అస్తవ్యస్త నిర్ణయాలు నిబంధనలు కారణంగా పాకశ్రామిక వేత్తలు వెనకడుగువేస్తున్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో అమరరాజా ఫ్యాక్టరీ ?ఈనేపథ్యంలో యజమానులు సాధ్యమైనంతమేర తగ్గించుకోవాలని భావిస్తున్నారు.

**వేలాది మంది ఉపాధికోల్పోయారు...** కరెంటు కోతలతో పెరిగిన యూనిట్ ధరలతో పాటు విద్యుత్ కోతలు పుణ్యమా అంటూ పారిశ్రామిక రంగం వీకైపోయింది. వీటి డిమాండ్ ను ద్రుష్టిలో ఉంచుకుని విద్యుత్ సామర్థ్యాన్ని ఆదు కోవాల్సిన ప్రభుత్వం గడిచిన ఆదేళ్ళలో ఆ దిశగా ఏనాడూ ఆపని చెయ్యలేదు. పరిశ్రమలకు విద్ముత్ సనఫరా చేయకుండా వారానికి ఒకరోజు పవర్ హాలిడే ప్రకటించింది. పవర్ లేని కారణంగా జిల్లాలోని దాదాపుగా పరిశ్రమలు రెండు నెలల్లో కొన్ని వందల కోట్లు రూపాయలు నష్టాలు బరించ్చాయి. దీంతో సన్న గిల్లిపోయిన పారిశ్రామికవేత్తలు వెనకడుగు వేశారు. పరిణామాలను గమనించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రాలేదు.

**పెరిగిన వ్యయం...** ఉమ్మడి తిరుపతి జిల్లాల్లో కొత్త పరిశ్రమలు ఏమీ లేవు అనేక సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు దెబ్బతిని మూతపడి పోయాయి. కరెంటు కోతలతో దెబ్బతిని పోగా ఫలితంగా కొన్ని వేల మంచి ఉపాధి. కోల్పోయారు. పెరిగిన నిత్యావసర వస్తువులతో పాటు ఇంటి బాడుగలు పిల్లలు చదువులు హాస్పిటల్ ఖర్చులు ఇలా చెబుతూ పోతే చాంతాడంత ఖర్చు అవుతుంది వచ్చే ఆదాయం కన్నా ఖర్చు వ్యయం రెండింతలవుతుంది దానికి తోడు ఒక కుటుంబంలో భార్యాభర్త ఇద్దరు కష్టపడి పనిచేస్తే వచ్చే డబ్బుతో వారి కాపురం సాఫీగా సాగిపోతుంది కానీ ఒక్కరి ఉద్యోగంతో కుటుంబ పోషణ చేయాలంటే చాలా బాధాకరంగా సంసారాన్ని లాక్కు రావాలి, అప్పుల ఊబిలో కూరికి పోయి నానా ఇబ్బందులు పడుతున్నారు.

## పహల్గమా ఉగ్ర దాడిలో ప్రాణాలు వదిలిన భారతీయులకు అశ్రునివాళి




**తిరుపతి, మేజర్‌న్యూస్:** జమ్మూ , కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్ర దాడిలో అమాయక ప్రజలు, భద్రతా సిబ్బంది అమరులయ్యారు వారికి కొవ్వొత్తులతో తిరుపతి క్లాత్ రెడీమేడ్ మరియు మర్చంట్ అసోసియేషన్ సంఘ మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో కృష్ణాపురం తానా నుంచి గాంధీరోడ్ కూడా వరకు ర్యాలీగా నిర్వహించారు. అధ్యక్షులు అముదాల ప్రభాకర్ మాట్లాడుతూ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు. గాయపడిన వారికి త్వరితగతిన ఆరోగ్యవంతులవ్వాలని ఆకాంక్షించారు. దేశ భద్రత కోసం పని చేసే వారి త్యాగం ఎప్పటికీ మరువలేనిదని, ఇటువంటి హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం తిరుపతి జ్యువలరీ మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జితేంద్ర మాట్లాడుతూ ఇలాంటి దుశ్చర్యలు దేశాన్ని కుదిపేయలేవని, మన సైనికుల ధైర్యం, ప్రజల ఐక్యత వాటికి బలమైన సమాధానం ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి క్లాత్ రెడీమేడ్, మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం సుబ్రహ్మణ్యం యాదవ్ (ఆముదాల మని) కోశాధికారి సాగర్, ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్, జగదీష్, సుబ్రహ్మణ్యం, రాము, అజయ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పరంధమయ్య, హరిబాబు, కృష్ణయ్య , కార్యనిర్వహక సభ్యులు హేమాద్రి, జనార్ధన్, ముని, సూరి చిన్న మోహన్ ఆది పాల్గొన్నారు. అలాగే తిరుపతి జ్యువలరీ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.వి. సత్యనారాయణ (బాబు) ఉపాధ్యక్షులు జితేంద్ర (జిత్తు) ప్రధాన కార్యదర్శి నాగరాజు కోశాధికారి టి బాబు పిఆర్ఓ నామ రాజేష్ కుమార్ పాల్గొన్నారు.



## వితంతు ఫించన్లు మంజూరుకు ఆదేశం

**గూడూరు, మేజర్‌న్యూస్:** కుటుంబంలో భర్త పింఛను పొందుతూ మరణించిన వాళ్ల భార్యకు పింఛన్లు మంజూరుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసిపి ప్రభుత్వంలో నిలిచి పోయిన పింఛన్ మంజూరు ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయంతో కొన్ని లక్షల మంది కుటుంబాల్లో ఆదారం కానుంది. 2023వ సంవత్సరం డిసెంబరు నుంచి 2024వ సంవత్సరం అక్టోబరు మద్య చని పోయిన పింఛనుదారుల భార్యలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. లబ్దిదారులు వారి వారి పరిధిలోని సచివాలయాల్లో దృవీకరణ పత్రాలు అందచేసి పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది.

## సరస్వతి శిశు మందిర్‌లో గ్రాడ్యుయేషన్ డే

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సరస్వతి శిశు మందిరం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మెరిట్‌సర్టిఫికేట్ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిన్టెంట్ డాక్టర్ షరీనా రోటరీక్లబ్ అధ్యక్షుడు బండి శ్రీధర్ రెడ్డి పాఠశాల కార్యదర్శి డాక్టర్ బండి శ్యామ్ సుందరరావులు మాట్లాడుతూ విద్యార్థులు



క్రమశిక్షణతో కూడినవిద్యను గురువుల దగ్గర నుంచి నేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోమనాథ్ ఉపాధ్యక్షులు మురళి నాయుడు, సహకార దర్శి అశోక్ కుమార్, సమితి అధ్యక్షులు రమణయ్య, ఆడిటర్ రామ్మోహన్, వాకాటి రామ్మోహన్, లలిత, ప్రధానాచార్యులు రంగనాయకులు, ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.

## వికాస్ డిగ్రీ కాలేజీ విద్యార్ధి అన్వేష్ అద్భుత ప్రదర్శన

**కుప్పం, మేజర్ న్యూస్:** 2025 ఏప్రిల్ 10 నుండి 13 వరకు జర్మనీలోని కొలొన్ నగరంలో



జరిగిన ఫిబో ముయ్‌థాయ్ మీట్‌లో భారత్ తరుపున పాల్గొన్న వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థి అన్వేష్ రెండవ స్థానంలో నిలిచి భారతదేశానికి వెండి పథకం సాధించారు. ఎమ్‌టిఐ అధ్యక్షుడు గ్రాండ్ మాస్టర్ ఎమ్‌హెచ్ అబిద్ మార్గదర్శకత్వం, జాతీయ కోచ్ గ్రాండ్ మాస్టర్ ఎన్.కుమార్ (ఎమ్‌డిఏఐఎం- ఎకెఎఫ్‌సీ) శిక్షణతో వికాస్ డిగ్రీ కళాశాల సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయాన్ని సాధిచినట్టు అన్వేష్ తెలియజేసారు. వెండి పథకం సాధించారు అన్వేష్ కు వికాస్ డిగ్రీ కళాశాల నందు వికాస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ మంజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న విద్యార్థి అన్వేష్ వెండి పథకాన్ని గెలుచుకోవడం మా కళాశాలకు గర్వకారంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీటీడీకి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** మహారాష్ట్రకు చెందిన బిగాస్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం రూ. 1.40లక్షలు విలువైన బిగాస్ సి12 మాక్స్ 3.0ఎలక్ట్రిక్ స్కూటర్ను టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట డిప్యూటీ ఈఓ లోకనాథంకు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ దుర్గేష్ గుప్తా స్కూటర్ తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డీఐ సుబ్రమణ్యం పాల్గొన్నారు.



## గోపాల్‌కు మాజీ ఎమ్మెల్యే శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మాజీ కౌన్సిలర్ బొద్దులూరు ధర్మయ్య



తమ్ముడు బొద్దులూరు గోపికృష్ణ అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మృతి దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ మురళి యాదవ్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధన మున్న రాయల్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, నియోజకవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, పగడాల రాజు, పటాన్ ఫరీద్, గోర, షఫీ, విజయ్ కుమార్ రెడ్డి, తీగల చిన్న పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంను పురస్కరించుకొని గురువారం వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్.పురుషోత్తం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి గ్రామ పంచాయతీలో పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలను జరుపుకున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఏవో నాగమణి, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా షూటింగ్ బాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు వితరణ

**కుప్పం, మేజర్‌న్యూస్:** అంతర్ జిల్లా సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 30వేల విలువగల క్రీడాదుస్తులను అందించారు. బిసిఎన్ విద్యా సంస్థల అధినేత బిసి నాగరాజ్, వైస్ చైర్మన్ డా. సునీల్ రాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం క్రీడ దుస్తులను మరియు క్రీడ పరికరాలు అందిస్తున్నామన్నారు. అదేవిదంగా చిత్తూరు జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్ మాట్లాడుతూ క్రీడల అభ్యున్నతికి ఎల్లపుడు సహకరిస్తున్న బిసిఎన్ విద్యాసంస్థల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమానినికి కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్, శరవణన్, పి.ఆర్.ఓ. ప్రవీణ్, పి.ఈ.టి. వేణు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గంగాధర్, లియో క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు.




## అరవపాలెం ఉన్నత పాఠశాలలో ఆశాజనక ఫలితాలు

### 70శాతం ఉత్తీర్ణతపై హర్షం.. విద్యార్థులకు పలువురు అభినందనలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని అరవపాళెంలోని శ్రీసన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025 పది ఫలితాల్లో 70శాతం ఆశాజనక ఉత్తీర్ణత సాధించడంపై స్థానికులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. గత రెండు సంవత్సరాలుగా అరవపాలెంలో ఆశించిన ఫలితాలు రాక నిరాశ చెందిన పలువురు ఈ సంవత్సరం ఫలితాల్లో 70శాతం ఉత్తీర్ణత నమోదు కావడం హర్షణీయమన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి కృషి,సాధనతో మెరుగైన ఫలితాలు, ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు. పాఠశాలలో 40 మంది విద్యార్థులకు గాను 28 మంది విద్యార్థులు పాసై 70 శాతం ఉత్తీర్ణత సాధించగా, విద్యార్థులు మంచి మార్కులు సాధించడం ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనమన్నారు. ఎం సుశాంత్ కుమార్ 528/600, బండి శివకుమార్ 525/600మంచి మార్కులు సాధించడంపై స్థానిక ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.





## వైభవంగా మహాభారత ధ్వజారోహణం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించు



కుని బుధవారం శ్రీకృష్ణ ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయం వద్ద ధ్వజారోహణ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభించారు. ముందుగా ఆలయం శుద్ధి చేసి, చలువ పందిళ్లు విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేశారు. అమ్మవారి, పంచపాండవుల మూలవిరాట్ ఉత్సవ మూర్తులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టువస్త్రాలు, ఆభరణాలు పూలతో అలంకరించి పురోహితులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ పూజలు చేపట్టారు. అనంతరం ధ్వజ స్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజారోహణతో మహాభారత యజ్ఞం ప్రారంభించారు. కార్యక్రమంకు ఉభయ దాతలుగా మాజీ బిపిఎం పేట సహదేవరెడ్డి వారసులు సౌజన్య జయప్రసాద్ రెడ్డి, రాజేశ్వరి పద్మనాభరెడ్డి, శ్రీదేవి ఢిల్లీ ప్రసాద్ రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి, ముఖ్యకార్య నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల మౌన దీక్ష

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** పహాల్గామ్‌లో జరిగిన ఉగ్రవాది



దాడిని ఖండిస్తూ పొన్న యుగంధర్ ఇలాంటి దుశ్చర్యలో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. అందులో భాగంగా మండల కేంద్రం జనసేన పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చెప్పట్టారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాల ఫైనాన్స్ కోపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పొన్నా యుగంధర్ మాట్లాడుతూ ఉగ్రవాదులు చేసిన దాడి అత్యంత అవనీయమైన చర్య అని ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాలేషాను పరామర్శించిన సీపీఐ నాయకులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణ సీపీఐ కార్యదర్శి షేక్ కాలేషాను ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్ ప్రభాకర్ పరామర్శించారు. జిల్లా కార్యదర్శి ఆయన నివాసినికి వెళ్లారు. ఇటీవల అనారోగ్యంతో చెన్నైలో చికిత్స పొందారు. ఆసుపత్రి నుంచి వచ్చి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కాలేషాభాయ్‌ను పరామర్శించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్, చిల్లకూరు కార్యదర్శి జీ.రమేష్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా ఉన్నారు.

## అందరికీ భూదానం చేసే అవకాశం.. భక్తులు సద్వినియోగం చేసుకోండి

### తిరుపతి గంగమాంబ దేవస్థానం చైర్మన్ బి.యం.కె రవిచంద్రబాబు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానంనకు భూదానం చేసే అవకాశంను అందరికీ అవకాశం కల్పిస్తున్నామని ఈ అవకాశంను అమ్మవారి భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం చైర్మన్ బి.యం.కె రవిచంద్రబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారి భక్తులు పొంగళ్ళు పెట్టుటకు దారి కొరకు దేవస్థానం ఎదురుగా ఉన్న ఒక్క బిల్డింగును రూ. 60లక్షలకు కొనుగోలు చేయడం జరిగిందని రవిచంద్రబాబు తెలిపారు. ఇందుకు పేద వారికి కూడా భూదానం చేసే అవకాశం కలిగించాలని చదరపు అడుగు రూ. 7500 ప్రకారం ధర నిర్ణయించామన్నారు. ప్రజలు, భక్తులు వారి వారి శక్తి కొద్దీ ఎన్ని చదరపు అడుగులు దానంచేయగలరో భక్తులు చేస్తే ఆ డబ్బును భూదానం చేయడం జరుగుతుందన్నారు. భక్తులు, ప్రజలు మీ డబ్బును దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ వద్ద చెల్లించి భూదానం రసీదు పొందవలెను అని తెలిపారు. భూదానం చేసిన భక్తుల యొక్క పేర్లను రాతిపై ముద్రించి దేవస్థానం ముందు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ యొక్క సదవకాశాన్ని ప్రజలు, భక్తులందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.



# వంద శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటుకున్న "గీతం" విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక భవాని నగర్‌లోని "గీతం" స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటుకున్నారు.ఇందులో ఎన్.అచ్యుత్ కుమార్ స్వామి 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారు. తరువాత స్థానంలో ఎన్. రేణుక 584 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. 83 మందిలో 16 మంది విద్యార్థులు 570 మార్కులు,30 మంది 550 మార్కులు, 54 మంది 500 మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. గణితం సబ్జెక్టులో ఏడు మంది విద్యార్థులు 100మార్కులు, ముగ్గురు సైన్సులో 100 మార్కులు, ఒక విద్యార్థి సోషల్ సబ్జెక్టులో 100 మార్కులు,ఇంగ్లీషులో 99,హిందీ 99, తెలుగులో 18 మంది విద్యార్థులు 99 మార్కులు సాధించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ తమ పాఠశాలలోని అధ్యాపకులు ప్రతి విద్యార్థి పై శ్రద్ధ పెట్టి పనిచేయడం జరిగిందన్నారు.తమ పాఠశాలను ప్రగతి పథంలో నడపడానికి తోడుగా నిలిచిన తమ ఉపాధ్యాయ బృందానికి,అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అత్యుత్తమ మార్కులతో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు,చైర్ పర్సన్ పాలడుగు విజయ విద్యార్థులకు అలాగే ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




# పదిలో జ్ఞాన ప్రసూనకి 588 మార్కులు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలాజీ థియేటర్ దగ్గర నక్క బండ రోడ్డులో నివాసముంటున్న సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ ద్రాక్షాయని కుమార్తె జ్ఞాన ప్రసూన 10వ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 588 మార్కులు సాధించింది నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ సిబ్బంది పలువురు పట్టణ ప్రజలు నాయకులు కార్యకర్తలు జ్ఞాన ప్రసూనకు అభినందనలు తెలిపారు.



## పదవ తరగతి ఫలితాల్లో
# మంగళం ట్రెండ్స్ విజయదుందుబి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక మంగళంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (మంగళం ట్రెండ్స్) విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించడమే కాకుండా,అత్యున్నత మార్కులతో విజయదుందుభి మోగించారు.ఇందులో సి జ్యోతిష్ 600 మార్కులకు గాను 564 మార్కు సాధించి మొదటి స్థానంలో,రేణుక 500 మార్కులతో రెండవ స్థానంలో, టి.శశి కుమార్,కె.పూనం దేవి 551 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు.అంతేకాకుండా 20 మంది విద్యార్థులు 500 పైగా మార్కులను సాధించడం విశేషం. ఇంతటి గొప్ప విజయానికి మూల కారకులైన విద్యార్థుల కృషికి,వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయుల నిబద్ధతకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులు నాయుడు చెప్పారు.ఈ విజయం తమ స్కూల్ గౌరవాన్ని పెంచిందని, భవిష్యత్తులో మరింత అభివృద్ధికి ఈ ఫలితాలు మార్గదర్శకం అవుతుందని ఆయన అన్నారు.





# పదవ తరగతి ఫలితాల్లో ప్రసన్న భారతి విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బుధవారం విడుదలైన 2024-25 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక కొర్లగుంట లోని "ప్రసన్న భారతి"స్కూల్ విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారని పాఠశాల వ్యవస్థాపకుడు కె.ఈశ్వరయ్య హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు 55 మంది విద్యార్థులు హాజరు కాగా, అందులో 600 మార్కులకు గాను టి.లిఖిత సాయి 586 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని, ఎస్.శివప్రసాద్ 583 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, ఓ.యోగిత 579 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. అలాగే 550 మార్కులకు పైగా పదిమంది విద్యార్థులు సాధించారని, 500 మార్కులకు పైగా 21మంది విద్యార్థులు సాధించడం అభినందనీయమన్నారు. ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారికి తగిన ప్రోత్సాహం, సహకారం అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



# పది ఫలితాల్లో.."బివికె" విద్యార్థుల విజయకేతనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బుధవారం ఎస్.ఎస్.సి బోర్డు విడుదల చేసిన పదవ తరగతి 2024-25 పరీక్షా ఫలితాల్లో స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డు, హథిరాంజీ కాలనీలోని "బివికె" విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని విద్యాసంస్థల కరస్పాండెంట్ బివి. కృష్ణారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.ఇందులో జి. కృతిక సాయి 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారని అన్నారు.తరువాత స్థానంలో పిడి.లీల ఆకాంక్ష 594, ఎం. నందిని 594, సిఆర్. తరుణ్ కుమార్ 592, ఎం కె దక్షిత గావిత్రి 591, జి.హర్ష జయకృష్ణ 590 వంటి అత్యున్నత మార్కులు సాధించడం జరిగిందన్నారు.ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కరస్పాండెంట్ బివి.కృష్ణారెడ్డి, అలాగే సీఈవో అలేఖ్య రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు.








# పది ఫలితాల్లో... సోక్రటీస్ విద్యార్థుల ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 2024-25 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక బైరాగి పట్టెడలోని"సోక్రటీస్"పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ కె.ప్రదీప్ రెడ్డి తెలిపారు.ఇందులో సిహెచ్. వాసంతి 600మార్కులకు గాను 560 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారన్నారు. వి.చైతన్య 553మార్కులతో రెండవ స్థానంలోనూ, 544 మార్కులతో వి.కావ్యశ్రీ మూడవ స్థానంలో నిలిచారని ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి అత్యున్నత మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, వారి విజయానికి కృషి చేసిన అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు. తమ స్కూల్ నందు అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని, వివరాలకు 7799960016 / 7799960017 / 7799960019 నెంబర్లను సంప్రదించాలని కరస్పాండెంట్ ప్రదీప్ రెడ్డి కోరారు.





# టెన్త్ ఫలితాల్లో "ప్రతిభ" విద్యార్థుల ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి 2024-25 పరీక్షా ఫలితాలలో స్థానిక భవానీనగర్‌లోని "ప్రతిభ" విద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారని స్కూల్ ప్రిన్సిపాల్ బొమ్మి మిల్టన్ తెలిపారు.ఇందులో తమ విద్యార్థిని ఎం.విష్ణు ప్రియ 600 మార్కులకు గాను 581 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచిందని,వై. నిహాంత్ -577,ఎస్.రెడ్డి గాయత్రీ-576 మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారన్నారు. 43 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైతే 100 శాతం ఉత్తీర్ణత సాధించారని,ఇందులో 21 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులు అభినందించారు. ఇంతటి చక్కటి ఫలితాలకు సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



# రైతుల రెవెన్యూ సమస్యల గురించి ఆరా తీసిన కలెక్టర్



**తడ, మేజర్ న్యూస్:** తడ పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ తడ మండలంలోని తడకండ్రిగ మజరా బోడిలింగాలపాడు గ్రామాన్ని సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయితో కలిసి సందర్శించడం జరిగింది. సదరు గ్రామానికి చెందిన రెవెన్యూ సదస్సు గ్రీవెన్స్‌లో అంద చేసిన త డ మండలంలోని తడ కండ్రిగ గ్రామపంచాయతీకి చెందిన చిలమత్తూరు నటరాజన్, సుందరం అన్నదమ్ములు చెందిన 13 సెంట్లు పొలానికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం కోసం రెవెన్యూ సదస్సులలో అర్జీ ఇవ్వగా రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యకు పరిష్కారంగా ఆయన 13 సెంట్లు పొలానికి పట్టాదారు పాసు పుస్తకం అందించడం జరిగింది. రెవెన్యూ సదస్సులో వస్తున్న సమస్యల పరిష్కారం పొందగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ స్వయంగా వారిని కలిసి పాస్ పుస్తకం గురించి అడగగా అందించారని తెలిపారు. సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ షెడ్, కూరగాయల మార్కెట్ కొరకు గవర్నమెంట్ ల్యాండ్ కావలేనని తడ కండ్రిగ సర్పంచ్ తుమ్మా జయప్రద తగు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా వాటి పరిష్కార దిశగా కృషి చేస్తాను అన్నారు.

# అటవీశాఖలో "పుష్ప"లు

(మొదటిపేజీ తరువాయి)

ఆదాయమే కాకుండా పర్యావరణ పరిక్షణ కూడ సాధ్యమౌతుంది. ఎన్నో రకాల వలస పక్షులు చెరువుల్లోని ఈ చెట్లపై ఆవాసం ఉంటూ చెరువుల్లో నీళ్లు ఉన్నంత కాలం ఇక్కడ ఉంటూ జీవనం సాగిస్తుంటాయి. చెరువులో నీళ్లు తగ్గిన వెంటనే ఈ వలస పక్షులు మరో చోటు వెతుక్కుంటూ వెళుతుంటాయని అటవీశాఖ సిబ్బందే పేర్కొంటున్నారు. సామాజిక అటవీశాఖ పరి రక్షణలో ఈ నల్లతుమ్మ మొక్కలను లెక్కించి వాటికి సంఖ్యలు కూడ వేయడం విశేషం. నల్లతుమ్మకు విపరీతమైన డిమాండ్ కారణంగా కొందరు అధికారులు "పుష్ప"లతో కుమ్మక్కై గుట్టు చప్పుడు కాకుండా నరికిస్తున్నట్లు తెల్సింది. నిత్యం 16వ నంబరు జాతీయ రహదారిపై జిల్లా అధికారులు రాక పోకలు సాగిస్తున్నా రహదారి పక్కనే ఉన్న ముత్యాపాడు చెరువులో నల్లతుమ్మ చెట్లు నరుకుతున్న పట్టించు కోక పోవడం విశేషం. పగలు రాత్రి తేడా లేకుండా నరికిన నల్లతుమ్మను యదేచ్ఛగా రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్న పట్టించు కోక పోవడం వెనుక అధికారులు ఏ మేరకు సంరక్షకులుగా వ్యవహరిస్తున్నారో అర్ధం అవుతంది. అటవీశాఖ అధికారులు పుష్ప"లతో కుమ్మక్కు కావడం వల్లే వాహనాల్లో పెద్ద ఎత్తున సరిహద్దులు దాటినట్లు విమర్శలు ఉన్నాయి. ముత్యాలపాడు చెరువులో చెట్లు నరికినా పట్టించు కోకుండా ఉన్న అధికారులు గూడూరు మండలం విందూరు చెరువులో నల్లతుమ్మ చెట్లను అక్రమంగా నరికేందుకు సహకరించినట్లు తెల్సింది. అయితే విందూరు చెరువులో చెట్లు నిరికివేతను గ్రామస్తులు అడ్డుకోవడంతో బయట పడిన ఈ తంతు అటవీశాఖ అధికారుల లోపాయికారి ఒప్పందం కారణంగానే సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ డివిజన్ పరిధిలోనే వందల ఎకరాల్లోని ప్రభుత్వ ఆధీనంలోని (అగ్రి గోల్డ్) భూముల్లో జామాయిల్ చెట్లు నరికి అక్రమంగా తరలించినా అటవీశాఖ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడక పోవడం విశేషం. డివిజన్‌లో అటవీశాఖలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకుంటే పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూరే అవకాశం ఉంటుంది.



# శ్రీదుర్గ మృతికి ముమ్మాటికి అపోలో డాక్టర్లే కారణం

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాదం లేదని అన్ని టెస్టుశలు నా వద్ద ఉన్నాయని చూశానని మీరు ఇంటికి తీసుకెళ్ల వచ్చు అని చెప్పడంతో ఇంటికి తీసుకెళ్లామని అన్నారు. వారి మాటలను నమ్మి నా కుమార్తెను ఇంటికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇంటికి తీసుకెళ్లిన కేవలం 18 గంటల వ్యవధిలోనే నా కుమార్తె తీవ్ర అస్వస్థతకు గురికావడంతో మళ్లీ ఆసుపత్రికి తీసుకు వెళ్ళడం జరిగిందని అయితే ఆమె మృతి చెందిందని వైద్యులు చెప్పడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. శ్రీ దుర్గా తలకు బలమైన గాయం వల్లే చనిపోయిందని అపోలో వైద్యులు చెప్పారని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అన్ని టెస్టులు చేసి ఎలాంటి ప్రాణహాని లేదని చెప్పిన డాక్టర్లే చివరకు తలకు బలమైన గాయాలతో శ్రీ దుర్గ మృతి చెందడం జరిగిందని చెప్పడం పెట్టి చూస్తే అపోలో వైద్యులు ప్రజల ప్రాణాలతో ఏ విధంగా చెలగాటమాడుతున్నారో తెలిసిందన్నారు. 33 సంవత్సరాల తన బిడ్డ మృతికి ముమ్మాటికీ వారి నిర్లక్ష్యమే కారణమని తన బిడ్డకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం తక్షణ న్యాయ విచారణకు ఆదేశించారని డిమాండ్ చేశారు. తన బిడ్డల మరో బిడ్డ వీరి బారినపడి ప్రాణాలు విడవకుండా ఉండాలంటే ప్రభుత్వం వీరికి ఇచ్చిన లీజును రద్దు చేయాలని లేని పక్షంలో ఎంతటి ఉద్యమానికి అయినా తాను సిద్ధపడతానని హెచ్చరికలు జారీ చేశారు. అవసరమైతే ప్రజల కోసం ఆసుపత్రి లీజును రద్దు చేసేంతవరకు ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని అన్నారు.

అలాగే అపోలో వైద్యుల నిర్లక్ష్యం యాజమాన్య నిరంకుశ వైఖరి పై అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నానని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందుతుందన్న మంచి ఉద్దేశంతో అపోలో ఆసుపత్రికి లీజుకు ఇవ్వడం జరిగిందని అయితే అపోలో యాజమాన్యం కేవలం జిల్లా ప్రభుత్వాసుపత్రిని వారి కళాశాలగా వినియోగిస్తూ వారి స్టూడెంట్ల ద్వారా పేద ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని పేర్కొన్నారు. చిన్న జ్వరం వచ్చిన ఆపిజి వైద్య విద్యార్థులు ట్యాబులను చూసి వైద్యం అందిస్తున్నారని అన్నారు. అందువల్లే తన కుమార్తె కూడా మరణించిందని తన కుమార్తె మరణానికి కారణమైన వైద్యులు సౌమ్య తో పాటు అపోలో వైద్య కళాశాల ఇంచార్జ్ నరేష్ రెడ్డిలను అరెస్టు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. రాజకీయంగా ప్రజల సేవలో ఉన్న తమకే ఇలా జరిగిందంటే సామాన్య ప్రజలకు ఈ అపోలో యాజమాన్యం ఏ విధంగా వైద్యం అందిస్తుందో ప్రభుత్వం గుర్తించాలి అన్నారు.

# రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజ్ ప్రవేశ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లాలో పరీక్షలకు హాజరుకానున్న 1838 మంది అభ్యర్థులు... డీఆర్ఓ మోహన్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా లో ఏప్రిల్ 25 న జరగనున్న ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల



పాఠశాల, జూనియర్ కాలేజ్‌లో ప్రవేశ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయం లోని డి ఆర్ ఓ ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజ్ లో ప్రవేశ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై విద్యా శాఖ అధికారులతో డిఆర్ఓ సమీక్ష నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ ఏప్రిల్ 25న ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజ్ లో ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలో పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. ఉ. 10 గం. ల నుండి మ. 12 గం. ల వరకు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలు, మ. 2.30 గం.ల నుండి సా. 5 గం.ల వరకు జూనియర్ కాలేజీ ప్రవేశ పరీక్షలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రెసిడెన్ని యల్ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలకు సంబంధి ంచి జిల్లా కేంద్రంలో విజయం డిగ్రీ కళాశాల, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, క్యాంఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో పరీక్షలు నిర్వహించనున్నామని, పరీక్షలకు 756 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. జూని యర్ కళాశాల ప్రవేశ పరీక్షలకు సంబంధించి జిల్లా కేంద్రంలో విజయం డిగ్రీ కళాశాల, నారా యణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, క్యాంఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, గ్రీమ్స్ పేట్ మునిసిపల్ హై స్కూల్‌లలో పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్షలకు 1082మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు.

పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన చీఫ్ సూపరింటెండెంట్‌లు, రూట్ ఆఫీసర్‌లు, అసిస్టెంట్ సూపరింటెండెంట్లు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్‌లను నియ మించామన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్, తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ షాప్‌లు మూసి వేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి డిఈఓ వరలక్ష్మి, జిల్లా కాలేజీ ఆర్డినేటర్ భార్గవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌ను కలసిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో మరణించిన కావలి నివాసి మధుసూదన్ రావు పార్థివ దేహానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రద్ధాంజలి ఘటించి, మధుసూదన్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గురువారం తిరుగు ప్రయాణమయ్యారు. ఈ నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయంలో జనసేన పార్టీ చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కలసి వీడ్కోలు పలికారు.



# యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2025లో యస్వీయూకు ప్రతిష్టాత్మక స్థానం

**ఉప కులపతి ఆచార్య సిహెచ్.అప్పారావు**

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వేంకటేశ్వర వేంకటేశ్వర విశ్వవిద్యాలయం 'ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ది) ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ – 2025' లో 600 ప్లస్ బ్యాండును చేరుకుని రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో తన ప్రతిభను మరోసారి చాటుకుందని యస్వీయూ ఉపకులపతి ఆచార్య చిప్పాడ అప్పారావు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఇది గర్వించదగిన ముఖ్యమైన మైలురాయి అని అన్నారు.ఇది విశ్వవిద్యాలయం విద్యా నైపుణ్యం, అంతర్జాతీయ దృశ్యమానతను, నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. ఉన్నత విద్య, వివిధ పరిశోధనల ఆవిష్కరణలలో విశ్వవిద్యాలయ చేసిన నిరంతర ప్రయత్నాలకు ఈ విజయం ప్రతిబింబమని అన్నారు. ఈ గౌరవాన్ని తెచ్చిపెట్టిన అధ్యాపక సభ్యులు, పరిశోధకులు, పరిపాలనా సిబ్బంది మరియు విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ సంస్థ ఆసియా అంతటా ఇంటెన్సివ్ విశ్వవిద్యాలయాలను పరిశోధించి,అత్యంత సమగ్రమైన అంచనాలతో ర్యాంకులు పరిగణిస్తుంది. 2025 ఎడిషన్‌లో,35 దేశాలు, ప్రాంతాల నుండి 853 విశ్వవిద్యాలయాల్లో బోధన,పరిశోధన నాణ్యత,విజ్ఞాన పంపిణీ,అంతర్జాతీయ దృక్పథం వంటి కీలక సూచికల ఆధారంగా మూల్యాంకనం చేయబడ్డాయి. అందులో భాగంగా యస్వీయూ పనితీరును అంతర్జాతీయ ఔట్‌లుక్: 29.2,పరిశోధన నాణ్యత 25.0,పరిశ్రమ నిశ్చితార్థం 25.6, పరిశోధన వాతావరణం: 14.1, బోధన: 43.5 వంటి కొలమానాల ఆధారంగా అంచనా వేసి ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును అందించింది. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ.."ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ –2025" చేరడం అంతర్జాతీయ విద్యా వేదికపై యస్వీయూ ప్రతిభ పెరుగుతున్న తీరు ఈ ర్యాంక్ నొక్కి చెబుతుందని,ఇది గమ్యస్థానం కాదనీ, ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని ఉంచాలని కోరుకుంటున్నామని, అందులో భాగంగా ఇది ముఖ్యమైన ముందడుగు అని అన్నారు.

## ఉగ్రదాడిలో ప్రాణాలర్పించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎమ్మెల్యే



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** పహల్గాం ప్రాంతంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం ఎంతో విచారకరం. ఈ హింసాత్మక ఘటన మన మనసును కలిచివేస్తోంది. ప్రాణాలు కోల్పోయిన వారికి నా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. వారి కుటుంబాల పట్ల నా దీర్ఘమైన పరామర్శలు. ఈ తీవ్ర సమయంలో వారు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం తరపున వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ హామీ ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నాను. శాంతి, భద్రతకు భంగం కలిగించే ఏ చర్యనైనా తిప్పికొడతాం.

## పురపాలకసంఘం కౌన్సిల్ సమావేశం

**నగరి, మేజర్ న్యూస్:** నగరి పురపాలకసంఘం : 25.04.2025 న శుక్రవారము ఉదయం 11.30 గంటలకు నగరి పురపాలక సంఘ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ సమావేశంనకు చైర్పర్సన్ పి.జి. నీలమేఘం అధ్యక్షతన జరపబడును. సదరు సమావేశమునకు వైస్ చైర్పర్సన్లు, వార్డు సభ్యులు, కార్యాలయ విభాగాధిపతులు, ఇతర శాఖల అధికారులు అందరూ హాజరు కావలసినదిగా కోరడమైనది.

## చలి వేంద్రం ప్రారంభం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆరాధన మహెూత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి భజన మండలి ఏర్పేడు బస్టాండ్ వద్ద చలివేంద్రం ప్రారంభించి మజ్జిగ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొన్నారు.

## దేశమ్మ గర్భాలయం గడప కవచం బహుకరణ



**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపల్ పరిధిలో నున్నటి తిరుమల రాజు కండ్రిగ (టి ఆర్ కండ్రిగ) కొలువై వున్న నేత్ర తల్లి శ్రీ దేశమ్మ ఆలయం నందు శ్రీ దేశమ్మ అమ్మవారి గర్భాలయం గడప సుమారు రెండు లక్షల రూపాయలు కవచం చేయించిన చెన్నై వాసులు అమర జ్యోతి కళ్యాణ మండపం యజమాని బలరాం నాయుడు అమ్మ వారి దేవాలయంకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ దివిటి వీధికి చెందిన గోపాల్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ బాధను భరించలేకుండా తన ఇంటి వద్ద ఉదయం బ్లేడ్ కోసుకున్నాడు. అనంతరం అతన్ని వారి కుటుంబ సభ్యులు 108 వాహనంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రథమ చికిత్స చేసుకొని అనంతరం పుత్తూరు కి వెళ్లి పుత్తూరు నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## మద్దు రమేష్ యాదవ్‌కు శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం పెంకుల పాడు గ్రామం మద్దు రమేష్ యాదవ్ అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్,కంట ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, పగడాల రాజు పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయిన రియాక్టర్, ఐరన్ షెడ్, ట్రాన్స్ఫర్

**నగరి, మేజర్‌న్యూస్:** దీపం ఇండస్ట్రీస్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలలో



కాలిపోయిన రియాక్టర్, ఐరన్ షెడ్, ట్రాన్స్ఫర్ నగరి ఫైర్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు వివరాలు మేరకు ఉదయం 4.50 గంటల సమయంలో మాకు ఫోన్ వచ్చిందని వెంటనే కావేటిపురం రోడ్డులోని దీపం ఇండస్ట్రీస్‌కు మాసిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పామని, ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. దీపం ఇండస్ట్రీస్ యజమాని వినయ్‌సుబ్రమణ్యం వివరాల మేరకు అస్థి నష్టం మాత్రం సుమారు రూ.16లక్షలు వాటిల్లందన్నారు. నగరి ఫైర్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు, ఫైర్ సిబ్బంది సత్య, ప్రకాష్ కోటేశ్వరావు, లోకయ్య పాల్గొన్నారు.

## పోలం దున్నేశారంటూ ఫిర్యాదు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలవకూరు గ్రామానికి చెందిన నల్లందుల మురళి రెడ్డి సర్వే నెంబర్ 61-11, 61-4, 611-పీ2, 59-3, 59-2 61-12 ఉన్న పొలాన్ని అదే గ్రామానికి చెందిన బుర్రా సుబ్రహ్మణ్యం రెడ్డి దౌర్జన్యంగా ఆక్రమించుకొని సాగు చేస్తున్నారని భాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై కె.నాగరాజుకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం న్యాయం చేయాలని భాదితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పాకిస్తాన్ జెండాకు నిప్పంటించిన బీజేపీ నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు బుధవారం బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ జెండాకు నిప్పంటించారు. వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో 25 మంది పర్యాటకులు మరణించడం అత్యంత శోచనీయమన్నారు మరణించిన వారికి సంతాపం తెలియజేసి వారికుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఈదాడికి మేమే బాధ్యత అని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ ప్రకటించడం ఉగ్రవాదులు ఆర్మీ దుస్తుల్లో వచ్చి హిందువులని గుర్తించి మరీ చుట్టుముట్టి కాల్పులు జరిపి హతమార్చడం చాలా బాధాకరమన్నారు. టెర్రరిస్టుల అంశంలో భారత ప్రభుత్వం ఇంకా కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని ఈవిషయంలో దేశ మొత్తం ప్రభుత్వానికి సైన్యానికి మద్దతుగా నిలబడాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్ కృష్ణమూర్తి నానాభాల కుమార్ నాగరాజా అమర నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ముసలి పేడు హత్య కేసులో ముద్దాయిలకు జీవితకాలం శిక్ష

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:**

ఏర్పేడు మండలం ముసలిపేడు గ్రామంలో జరిగిన హత్య కేసులో న్యాయం విజయం సాధించింది. ఆస్తి గొడవలు కారణంగా ముద్దాయిలు సుజాత, ఆమె తల్లి రాణమ్మ సుజాత భర్త వెంకటేశులు కలిసి సుజాత అన్న సుబ్రహ్మణ్యం భార్య సుబ్బమ్మను చంపిన కేసులో తీర్పు వెలు వడింది. చనిపోయిన సుబ్బమ్మ కుమారుడు జగ్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అప్పటి ఏర్పేడు ఎస్సై ఎం వెంకటరమణ క్రైం నెం. 51/2017 302 ఐపిసి 109 కింద కేసు నమోదు చేశారు. అనంతరం, రేణిగుంట రూరల్ సీఐ జి. మురళీధర్. సాధిక్ అలీ దర్యాప్తు చేసి, నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ప్రస్తుతం ఏర్పేడు సీఐ ఎస్. జయచంద్ర పర్యవేక్షణలో, న్యాయ స్థానంలో సాక్షులను హాజరుపరిచి విచారణ జరిపారు. శ్రీకాళహస్తి 12 వ అడిషనల్ జిల్లా జడ్జి శ్రీనివాసులు నాయక్ గురువారం (24-04-2025) ముగ్గురు నిందితులకు జీవిత కాలం కారాగార శిక్ష. ఒక్కొక్కరికి రూ.15,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ తీర్పు ద్వారా న్యాయం నిలబడినది. బాధిత కుటుంబానికి ఇది కొంత వరకైనా న్యాయ పరిరక్షణగా నిలుస్తుంది.

## పద్మశ్రీ బండి రామకృష్ణారెడ్డి కన్నుమూత



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**

ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య బండి రామకృష్ణారెడ్డి (84)కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నారు. బుధవారం రాత్రి హైదరాబాదు డిఆర్‌డిఏ సమీపంలోని అపోలో ఆసుపత్రిలో కన్ను మూసినట్టు ఆయన మేనల్లుడు యోగి వేమన విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు డా.ఎన్.ఈశ్వర రెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం రెంటాలచేను గ్రామంలో జన్మించిన రామకృష్ణారెడ్డి ప్రాథమిక విద్య వెదురుకుప్పం మండలం చవటగుంటలో అభ్యసించారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ హిందీ, పూణెలోని డెక్కన్ కాలేజీలో ఎంఏ భాషాశాస్త్రం చదివారు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలు అన్నామలై విశ్వవిద్యాలయం, సీఐఐఎల్ మైసూర్‌లో పనిచేశారు. ఆ తర్వాత కామన్వెల్త్ ఫెలోషిప్‌పై యూకే వెళ్లి ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో ఆండ్రసన్ కేస్ గ్రామర్‌పై పీహెచ్‌డీ పట్టా సాధించారు. 1977లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని భాషాశాస్త్ర విభాగంలో లెక్చరర్‌గా చేరి, తర్వాత ప్రొఫెసర్ అయ్యారు. 1990లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరి అక్కడే భాషాభివృద్ధి పీఠానికి పీఠాధిపతిగా విధులు నిర్వర్తించారు. తదనంతరం అదే విశ్వవిద్యాలయానికి రిజిస్ట్రార్‌గా పనిచేశారు. తర్వాత కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయానికి వ్యవస్థాపక రిజిస్ట్రార్‌గా అమూల్య సేవలందించారు. ప్రొఫెసర్ రెడ్డి అనేక గిరిజన భాషలపై పనిచేసి, భారత ప్రభుత్వం నుండి ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన ఇంది-ఆవే భాషకు లిపి తయారు చేశారు. తన వృత్తి జీవితంలో ద్రావిడ భాషావేత్తల సంఘం (డీఎల్‌ఏ)తో చురుకుగా సంబంధం కలిగి అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండేవారు.

## సాయి విద్యానికేతన్‌లో మొదటి ఏడాదే ఉత్తమ ఫలితాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** సాయి విద్యానికేతన్ పాఠశాల ప్రారంభించిన మొదటి ఏడాదే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంపై పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు సిబ్బంది విద్యార్థులను అభినందించారు. బుధవారం ఉదయం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ అభినందించారు. అత్యధిక మార్కులు సాధించిన సాయి వినీష్ రెడ్డి 585ను అభినందించారు. అదే విధంగా 574, 573 మార్కులతో గూడూరులోనే అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల హైస్కూల్ ప్రిన్సిపాల్ దయాకర్ ప్రైమరీ ప్రిన్సిపల్ శ్రావణి ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**గాయత్రి పాఠశాలలో...** 10వ తరగతి పరీక్షా ఫలితాలలో గాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు విజయదుంధుభి మోగించినట్లు కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ సుహానా 573, పరమేశ్వరి 572, స్పందన 553, సంభ్రాంత్ 532,సాయిపూర్ణ చంద్ర 531, సల్మా 524, కుమార్ 512 మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమములో అకడమిక్ డీన్ శ్రీహరి, ఉపాధ్యాయులు మస్తాన్బీ, రఫీ, రజిని, సుప్రజ, రాఘవయ్య పాల్గొన్నారు.





## పంచాయతీ వ్యవస్థ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు గురువారం పంచాయతీ వ్యవస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పంచాయతీలలోఅభివృద్ధికి పెద్దపీఠం వేసిందని గ్రామాల్లో మౌలిక సదుపాయాల రూపకల్పనే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్ నాయకులు ప్రసాద్ స్వామి రాంబాబు హరీ రమణ వేణు పంచాయితీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల సమగ్ర అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

### రాష్ట్రస్థాయి జాయింట్ డైరెక్టర్ ఎం శిరీష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో కిశోర వికాసం వర్క్ షాప్ నుగురువారం నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ పిడి వసంత భాయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్రస్థాయి జాయింట్ డైరెక్టర్ ఎం.శిరీష మాట్లా డుతూ కిషోర్ బాలికల సమగ్ర అభి వృద్ధికి పటిష్టమైన చర్య తీసుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ అయిన నాగశైలజ మాట్లాడుతూ కిషోర్ బాలికలకు క్యాలెండర్ రూపొందించి ఈ కార్యక్రమం గ్రామస్థాయి వరకు అందరికీ తెలియజేసేలా పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఎస్.వసంత భాయి మాట్లాడుతూ ఈ కిశోర వికాసం స్పెషల్ క్యాంపెయిన్ ఏప్రిల్ 25 నుంచి జూన్ 10వ తారీఖు వరకు పటిష్టంగా నిర్వహించాలని తెలిపారు.



## వంక స్థలాన్ని కబ్జా చేశారు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం ఇరువారం సమీపంలోని పోతంబట్టు గ్రామ కంఠంలో గల సర్వే నెంబర్ 80/1లో గల వంక పరంబోకు స్థలంపై ఇల్లు నిర్మించి కాంపౌండ్ వాలు నిర్మిస్తు తమకు ఉన్న పొలంలోకి వెళ్ళనివ్వకుండా కబ్జా చేసి దౌర్జ న్యానికి పాల్పడుతున్న పురుషోత్తమ రెడ్డి, అతని కొడుకు లోకేష్ రెడ్డిలపై అధికారులు సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పోతంబట్టుకు చెందిన పట్టాభి ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. నగరం లోని ఇరువారం సమీపంలోని పోతం బట్టు గ్రామం సర్వే నెంబర్ 80/1 లో ప్రభుత్వం ధృవీకరించిన గ్రామ కంఠంలో గల స్పేస్ లో తమ గ్రామంలో ఉన్న వంక పరంబోకు స్థలంలో పురుషోత్తమ రెడ్డి, కొడుకు లోకేష్ రెడ్డి రెవిన్యూ అధికారుల అండదండలతో కబ్జా చేసి కాలువపై ఇల్లు నిర్మించుకుని ఏకంగా కాంపౌండ్ వాలు నిర్మిస్తు న్నారన్నారు. పట్టాభి ఆయన కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు వంక స్థలంలో వెళ్లకుండా పురుషోత్తమ రెడ్డి, అతని కొడుకు లోకేష్ రెడ్డి దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు, మరోవైపు ఒంటరి వృద్ధాప్య మహిళ ఇంటి ముందు దారి లేకుండా అడ్డుగా కాంపౌండ్ నిర్మిస్తే ఏలా బ్రతకాలని వళ్ళెమ్మ సహితం ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా అధి కారులు జోక్యం చేసుకొని తమకు న్యాయంచేయాలని తెలిపారు.లేని పక్షంలో కుటుంబంతో సహా తాము ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.



## విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్‌కు వీడ్కోలు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో వీడ్కోలు పలి కిన అధికార యంత్రం, జనసేన నాయకులు కార్యకర్తలు. జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్ రావు పార్థి వదేహానికి నివాళులర్పించి అనంతరం అక్కడినుండి రోడ్డు మార్గాన చేరుకున్న ఆయనకు వీడ్కోలు పలికారు. ఇక్కడి నుంచి ప్రత్యేక విమానంలో విశాఖకు బయలుదేరి వెళ్లారు.



## చీలాపల్లి హాస్పిటల్‌ను సందర్శించిన ఎస్పీ

**గుడిపాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా గుడిపాల మండల పరిధిలోని చీలాపల్లి హాస్పిటల్‌ను జిల్లా ఎస్పీ సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా హాస్పిటల్ అధికారులతో మాట్లాడుతూ వైద్యం, రోగులకు అందించబడు తున్న సౌకర్యాలపై తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందు కు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సహకరించేందుకు సిద్ధంగా ఉంటుందని ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భ లో హాస్పిటల్ అడ్మిన్ ప్రిన్స్, అలెక్స్, గుడిపాల ఎస్ఐ రామ్మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందు గల చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరణ జరుగుతుందన్నారు. ప్రజలు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాన్ని జత చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలన్నారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా సిపిఐ. సిపిఎం బిజెపి పార్టీలు. శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని నిరసన కార్యక్రమాలు. కొవ్వొత్తులు ర్యాలీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు దొంగ చాటుగా భారతదేశం టూరిస్టులను పగల్ గాంలో కాల్చి చంపడం పిరికి పందల చర్యగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి. సిపిఐ. సిపిఎం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆక్రమించుకున్న మా ఇంటి స్థలాలు ఇప్పించండి సారూ

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** అయ్యా.. మేము నిరుపేద దళితులము మాకు ప్రభుత్వం గతంలో సర్వే నంబరు 44 లో ఇచ్చిన నివేశ స్థల పట్టా భూమిని నేడుఒ ధనవంతుడు ఆక్రమించుకున్నాడు. మాకు ఇచ్చిన ఇంటి పట్టా స్థలాలను ఇప్పించుండంటూ ఓ దళిత మహిళ కలెక్టర్ వెంకటేశ్వర్ పాదాలపై పడి తన గోడును వినిపించింది. గురువారం ఆయన దొరవారి సత్రం మండల కేంద్రంలోని పలు కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేపట్టిన సందర్భంగా పట్టాలు పొంది, స్థలం కోల్పోయిన పలువురు దళితులు, కళాకారులతో పాటు ఈ సమస్యను బిఎస్‌పి లీడర్ శంకరయ్య, తెలుగుదేశం నాయ కులు రాఘవయ్య, కృష్ణమూర్తి ఆక్రమిత భూ సమస్యను క్షుణ్ణంగా వివరించారు. ఓ అగ్రవర్ణ, ధనికుడు గత వైసిపి ప్రభుత్వంలో ఆక్ర మించుకొని నేడు అక్రమ కట్టడ నిర్మాణం చేపట్టాలని సన్నాహాలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పట్టాలు పొంది నివేశ స్థలం కోల్పోయిన నిరుపేదలకు న్యాయం చేయాలన్నారు. అంతే కాకుండా రెడ్డిగుంట చెరువుకు నీరు రాకుండా పంట కాలువను కూడా దౌర్జన్యంతో నామరూపాలు లేకుండా చేశారని తెలియజేశారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, పట్టాలు ఉన్న నిరుపేదలకు భూమిచూపించాలని ఆర్డీవో కిరణ్మయికి ఆదే శించారు. పంటకాలువ ఆక్రమణలు తొలగించి యథావిధిగా తక్షణం కాలువ ఏర్పాటు చేయాలని కూడా తెలియ జేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి పట్టాలు ఉన్న వారికి భూమిచూపించి, న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.



## మేలో గోవిందరాజస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో మే నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. మే 1 నుండి 10వ తేదీ వరకు మధురకవి, అనంత అళ్వార్ ఉత్సవం. మే 2న భాష్యకార్ల శాత్‌మొర నిర్వహించనున్నారు. మే3న భాష్యకార్ల గంధపు పొడి ఉత్సవం. 8న ఉత్తర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు విహరించి భక్తులను అను గ్రహించనున్నారు. మే 9 నుండి 11వ తేదీ వరకు బుగ్గోత్సవం. 12న శ్రీ గోవిందరాజస్వామి వారి పొన్నకాల్వ ఉత్సవం. మే 16, 23, 30వ తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. మే 19వ తేదీ శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు శ్రీభూ సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. మే 27న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారధిస్వామివారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. మే 31 నుండి జూన్ 9వ తేదీ వరకు నమ్మాళ్వార్ ఉత్సవం.

## ఉగ్రదాడి ఘటన తీవ్రంగా కలచివేసింది

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ప్రాంతంలో ఉన్న పర్యాటకులపై ఉగ్రమూకలు దాడి చేసిన ఘటన కాశ్మీర్‌నే గాక దేశాన్నే కుదిపేయడంపై గురువారం ఓ ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్య ఆయన ఖండించారు. ఈ దాడిలో 26 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తనను బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలబడం అభినందనీయమన్నారు. అలాగే ఉగ్రవాదం పై పోరుకు యావత్ భారత దేశం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.



## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు, సంక్షేమ పథకాల అమలుకు పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగస్తులు నిబద్ధతతో పనిచేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగస్తులు అంకిత భావంతో పనిచేయాలని, వివిధ శాఖల సిబ్బంది మధ్య సమన్వయం అవసరమని, నిరంతర శిక్షణ, నైపుణ్యాభివృద్ధితో, ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం పంచాయతీరాజ్ శాఖ కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. మనమిత్ర యాప్ ద్వారా ప్రజలకు అంతర్జాలంలో అనేక రకాల సేవలను ప్రజల ముందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ సేవలను అందరూ వినియోగించు కోవాలని ఆయన తెలిపారు. ఉపాధి హామీ కూలీలందరికీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా జీవన భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో చర్యలు తీసుకుంటున్నార న్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వెలుగు ఏపిఎం మీరాభాయి, మండల పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి, వెలుగు సీసీలు, హౌసింగ్ ఇన్చార్జి ఇంజనీర్ శ్రీరామ్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది గజేంద్ర, నాగరాజు, ఉపాధి హామీ సిబ్బంది, విఒ లీడర్స్ పాల్గొన్నారు.



## యూట్యూబ్‌లో అన్నమయ్య సంకీర్తనలు : టీటీడీ ఈఓ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలను ప్రజలందరికీ, ముఖ్యంగా యువతకు యూట్యూబ్ ద్వారా చేరువచేయాలని టీటీడీ ఈవో జె.శ్యామల రావు అధికారులను ఆదేశించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో ఈవో, వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఇప్పటికే పరిష్కరించబడిన అన్నమయ్య సంకీర్తనలను ఎస్వీబీసీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి, వారి సలహాలు, సూచనలతో వేగవంతంగా సంకీర్తనలను యూట్యూబ్‌లో ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. తిరుపతిలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న ఇంజినీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా వేసవి సందర్భంగా టిటిడి స్థానిక ఆలయాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలుగకుండా, భక్తుల అధిక రద్దీ నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జేఈఓ వీర బ్రహ్మంకు పలు సూచనలు చేశారు. టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలోని వివిధ ప్రాజెక్టలలో జరుగుతున్న కార్యక్రమాలపై అధికారులతో ఆయన చర్చించారు. అనంతరం తిరుపతిలోని ఆరోగ్య విభాగం, శ్వేత, టీటీడీ కొనుగోళ్ల విభాగం, స్విమ్స్, విద్యా,



వైద్యం, తదితర విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వేద విశ్వ విద్యాలయం విసి రాణి సదాశివమూర్తి, ఎఫ్ ఎ అండ్ సిఎవో బాలాజి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చు ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ వైద్యాధికారులకు సూచించారు. గురువారం దొరవారి సత్రం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఓపి, ప్రసూతి, రక్త పరీక్షల ల్యాబోరేటరీ, మందుల నిల్వలు పలు విభాగాలను సూళ్లూరుపేట ఆర్‌డిఓ కిరణ్మయితో కలిసి సందర్శించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు.. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రికి సంబంధించిన కొన్ని విభాగాలను సందర్శించి వాటికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓపీలు, రక్త పరీక్షల ల్యాబొరేటరీకి సంబంధించి ఎన్ని టెస్టులు చేస్తున్నారని డాక్టర్లను ఆరా తీశారు. రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. చికిత్స నిమిత్తం రోగులకు ఇబ్బందులు లేకుండా ఆసుపత్రిలో తగినంత గాలి వెలుతురు ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, దొరవారి సత్రం తాసిల్దార్ శైలాకుమారి, మెడికల్ ఆఫీసర్ చైతన్య డాక్టర్ చంద్రిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## తిరుపతి జిల్లా వ్యాప్తంగా పారదర్శకంగా పోలీసుల బదిలీలు

**జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ధన్యవాదాలు తెలిపిన తిరుపతి పోలీసు అసోసియేషన్ సభ్యులు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** పోలీసు సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించి పారదర్శకముగా సాదారణ బదిలీలు నిర్వహించినందుకు తిరుపతి జిల్లా వి. హర్షవర్ధన రాజుకి పోలీసు అధికారుల సంఘం వారు సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు తినిపించి హర్షం వ్యక్తం చేయడం జరిగినది. సాదారణ బదిలీల సందర్భముగా ఈ మద్య ఇతర జిల్లాలలో జరిగిన కొన్ని సంఘటనలు చూసి తిరుపతి జిల్లా లోని పోలీసు సిబ్బంది కౌన్సిలింగ్ చేయకుండా సుదూర ప్రాంతాలకు బదిలీలు చేస్తారేమో అని చాలామంది భయాందోలనలకు గురికావడం జరిగినది. అయితే గతములో ఎన్నడూ లేనివిదముగా తిరుపతి జిల్లాలో గౌరవ వి. హర్షవర్ధన రాజు సుమారు వారం రోజుల పాటు జిల్లాలోని అడిషనల్‌లు, అధికారులతో మీటింగ్‌లు నిర్వహించి జిల్లాలో కానిస్టేబుల్ నుండి ఏఎస్‌ఐ స్థాయి వరకు ఒక స్టేషన్‌లో 5 సంవత్సరాలు సర్వీసు పూర్తి అయిన వారి వివరాలు సేకరించి 23-04-20 25 తేదిలో తమ ఆఫీస్ నందు ఎటువంటి ప్రలోబాలకు తావులేకుండా పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి 27మందిలు, 100 మంది హెడ్ కానిస్టేబుల్‌లు, 266 మంది కానిస్టేబుల్‌లు మొత్తం 393 మంది పోలీసు సిబ్బందిని పిలిపించి సీనియారిటీ ప్రకారము ఒక్కొక్కరిని లోనికి పిలిచి అందుబాటులో వున్న ఖాళీలను డిజిటల్ బోర్డు నందు చేసి వారు కోరుకున్న చోట వేసి అందరిని ఆనంద పరిచారు. సిబ్బంది అందరూ కూడా తాము కోరుకున్న చోట వేసినందున ఎటువంటి ఒత్తిడి లేకుండా రెట్టింపు ఉత్సాహంతో తమ డూటీలు చేస్తామని హర్షం వ్యక్తం చేయడం జరిగినది. తిరుపతి పోలీసు అధికారుల సంఘం వారు కలిసి సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు తినిపించి హర్షం వ్యక్తం చేయడం జరిగినది. ప్రస్తుతము వేసిన ప్రకారము అందరూ వెంటనే రిపోర్టు చేసుకొని ఎవరికైన నిజమైన అనారోగ్య సమస్యలు గాని ఇతర సమస్యలు వుంటే సంబదిత ద్వారా పంపితే పరిశీలించి న్యాయము చేస్తామని తెలపడం జరిగినది.



## పోలీస్ స్టేషన్ ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల పోలీస్ స్టేషన్‌ను గురువారం చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తనిఖీ చేశారు. గుడిపాల పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సమీక్షించారు.ఈ స్టేషన్ అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉన్న పోలీస్ స్టేషన్ కనుక, జాతీయ రహదారి పై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండడం చాలా అవసరమన్నారు.నిత్యం భారీ వాహనాల రాకపోకలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాల అక్రమ చలామణి వంటి వాటిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ రామ్మోహన్ ను ఆదేశించారు.సరిహద్దు ప్రాంతమైనందున ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టడం, అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయడం, నేరాల రహదారి మార్గాన్ని ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సర్కిల్ పరిధిలో తీసుకున్న చర్యలను



సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ సందర్శించి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు తనిఖీ చేస్తూ, పలు కేసులలో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు తెలుసుకున్నారు. మహిళా పోలీసులను వినియోగించి గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి, మహిళలపై నేరాలు జరిగే అవకాశం ఉన్న సమాచారాన్ని సేకరించాలనీ, శక్తి యాప్ ప్రాధాన్యతను వివరించి ప్రతి మహిళా మొబైల్‌లో ఆ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయించాలనీ, అదేవిధంగా ఫోక్సో చట్టం, మోసాలు (ఛీటింగ్), సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్‌లో బాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది పోలీసులు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు సహాయం చేయాలి. హత్యలు, హత్యాయత్నాలు, తదితర తీవ్ర బాడిలీ అఫెన్సెస్ జరుగక ముందే మొగ్గ దశలోనే తుంచేయాలి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి. డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఎస్పీ గారు తెలిపారు.అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో గుడిపాల పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. రామ్మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116